01ATP10_01ATP10.qxd 10-02-2024 PM 10:56 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 11 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

# జగనన్న కోసం సైనికుల్లా పోరాడుదాం

**- మంత్రి ఉషాశ్రీ చరణ్ - స్టోర్ డీలర్లు, వాలెంటీర్లు, ఆశావ వర్కర్లతో మంత్రి సమావేశం**


మాట్లాడుతున్న మంత్రి

**పెనుకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
జగనన్న కోసం సైనికుల్లా పో రాడుదాం అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డు స్టోర్ డీలర్లు వాలెంటీర్లు ఆశావర్కర్లతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధర్మానికి, అధర్మానికి జరిగే యుద్ధంలో మనందరం ఇచ్చిన హామీలు నెరవేర్చిన జగనన్న వైపు నిలబడాలన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఖజానాని నీరు చెట్టు పథకం ద్వారా దుర్వినియోగం చేశారని ఆమె ఆరోపించారు. నీరు లేకపోయినా జన్మభూమి కమిటీలనే విషపు చెట్లని పెంచి పోషించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంక్షేమ సారథి జగనన్నని ఎదుర్కొనే దమ్ములేక నలబై ఏండ్ల రాజకీయానుభవం ఉన్న బాబు దేశంలో ఉండే అన్ని పార్టీలతో జతకట్టి వస్తున్నారని దుయ్యబట్టారు. అలవిగాని హామీలిస్తున్న చంద్రబాబును నమ్మకండి, చె ప్పినవన్నీ చేసే జగనన్నని నమ్మండన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి మనందరం సిద్దంగా ఉందాం ఓట్లు వేయడానికి సిద్దంగా ఉందాం, ఓట్లు వేయించడానికి సిద్దంగా ఉందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, అధ్యక్షులు సూర్యప్రకాష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పుష్పం సుధాకర్‌రెడ్డి, మునిమడుగు శ్రీనివాసులు, పంచాయితీల సర్పంచులు, యంపిటిసిలు, వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన వాలెంటీర్లు, స్టోర్ డీలర్లు, ఆశావర్కర్లు

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:**
రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. శనివారం ఎలక్షన్ కమీషన్ కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిల్లా నుండి కలెక్టర్ అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్‌ఓ కొండయ్య, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, అన్ని నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి మొదటి దఫా శిక్షణ ఇవ్వడం జరిగిందని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# అనంతలో అట్టహాసంగా యువ న్యాయవాదుల సదస్సు

**- సుప్రీంకోర్టు జడ్జిల రాక - కిటకిటలాడిన జెఎన్‌టియు ప్రాంగణం**


జిల్లా కలెక్టర్ గౌతమి ప్రత్యేకంగా సుప్రీం కోర్టు జడ్జిలకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



న్యాయవాదుల సదస్సు మాట్లాడుతున్న సుప్రీం కోర్టు జడ్జీ, హాజరైన న్యాయవాదులు




**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో**
నగరంలోని జెఎన్‌టియు ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా, గౌరవ అతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడి జ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యూఢిల్లీ సుప్రీం కోర్టు ఆప్ ఇండియా జడ్జి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి తదితరులు హాజరయ్యారు. యువ న్యాయవాదుల సదస్సుకు సుప్రీం కోర్టు జడ్జితోపాటు హై కోర్టు జడ్జిలు, ఇతర న్యావాదులు పెద్ద ఎత్తున వచ్చారు. అట్టహాసంగా జరిగిన సదస్సులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా జడ్జిలు న్యావాదులు హాజరు కావడంతో జేఎన్‌టియు కళాశాల ప్రాంగణం కిటకిటలాడింది. సదస్సు సందర్భంగా ఎలాంటి లోటు లేకుండా జిల్లా కలెక్టర్‌గౌతమి, ఇతర అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సదస్సులో ప్రత్యేక ఆహ్వానితులుగా హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జిలు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ వి.దుర్గా ప్రసాద్‌రావు, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ డాక్టర్ కె.మన్మధరావు, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బి.శ్యామసుందర్, చెన్నై బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ అండ్ అడ్వకేట్ ఎస్.ప్రభాకర్, ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు, ఏపి స్టేట్ బార్‌కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.రామజగదీశ్వరరావు, అనంతపురం జిల్లా అండ్ సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్, బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ కె.విశ్వనాథ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, అనంతపురం జిల్లా కోర్టు పబ్లిక్‌ప్లీడరు రాచమల్లు హరినాథ్‌రెడ్డి, సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, సీనియర్, యువ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా ఇంపార్టెన్స్ ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్ అనే అంశంపై ప్రసంగించారు.



# రేపటి నుంచి నారా లోకేష్ ఎన్నికల శంఖారావం

**- వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు**


మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కాలవ శ్రీ నివాసులు తెలిపారు. శనివారం అనంతపురం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లో కేష్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావం కార్యక్రమం ప్రజలు కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో యువగళం పేరుతో దాదాపు 3వేలకిలోమీటర్లు పాదయాత్ర చేశారని, వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు అవమానాలు సృష్టించినా అదరకుండా బెదరకుండా అవన్నీ అధిగమించి ప్రజల మద్దతుతో విజయవంతంగా పూర్తి చేశాడని పేర్కొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు నేపథ్యంలో శ్రీకాకుళం వరకు చేయాల్సిన పాదయాత్రని అర్థాంతరంగా ముగించారన్నారు. యువగళం పాదయాత్ర తరువాత శంఖారావం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను కార్యకర్తలను కలుసుకొని వారి సమస్యలను సాదక బాధలను విని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కొనసాగుతుందన్నారు. దశాబ్దాల కాలంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ప్రభుత్వంలో ఐటి, పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా సమర్ధవంతంగా తమ సేవలు అందించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ రాష్ట్ర మంత్రి తీసుకొని విధంగా అవార్డు తీసుకున్న ఘనత నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు. నారా లోకేష్ పూరించి శంఖారావం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల సమస్యలను కష్ట సుఖాలను తెలుసుకొని వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ప్రజలకు ఇచ్చిన హామీనలు సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ఈ శంఖారావం వల్ల వైసీపీ నాయకుల్లో గుబులు పుట్టిందని రైళ్లు పరిగెడుతున్నాయని ముఖ్యంగా జగన్‌మోహన్‌రెడ్డికి నిద్రలేని రాత్రులు మిగులుస్తుందన్నారు. శంఖారావం ప్రారంభించక ముందే వైకాపాలో ప్రకంపనలు మొదలయ్యాయి అన్నారు. కావున నారా లోకేష్ పూరిస్తున్న శంఖారావాన్ని వజియవంతం చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో కాలువ శ్రీనివాసులతోపాటు బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు గంజే నాగరాజు పాల్గొన్నారు.

# లోకేష్ యాత్ర అంటే వైసీపీలో వణుకు కనిపిస్తుంది

**- మొన్న యువగళంతో చరిత్ర సృష్టించారు**

**- ఇప్పుడు శంఖారావంతో.. వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు - మాజీ మంత్రి పరిటాల సునీత**


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
నారాలోకేష్ ఏ యాత్ర చేపట్టినా వైసీపీలో వణుకు కనిపిస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల శంఖారావం పేరుతో లోకేష్ మరో యాత్రకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఆమె వెంకటాపురంలోని తన నివాసంలో మీడియంతో మాట్లాడారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఒక ధైర్యం నింపారన్నారు. వైసీపీ ఎన్నో అడ్డంకులు సృష్టించినా ఏ మాత్రం వెనక్కు తగ్గకుండా సుదీర్ఘ పాదయాత్ర చేశారన్నారు. ఇప్పుడు కాస్త విరామం తర్వాత లోకేష్ శంఖారావం పేరుతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారన్నారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారని చెప్పారు. ఒక్క రోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం ఉంటుందన్నారు. శంఖారావం ద్వారా బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తారన్నారు. వైఎస్ఆర్‌సిపి నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజులపాటు 313 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తే ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఇప్పుడు శంఖారావంకి కూడా అదే స్థాయిలో స్పందన ఉంటుందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా లేని వర్గం అంటూ రాష్ట్రంలో లేదన్నారు. ఎప్పుడెప్పుడు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామా అన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఉన్నారన్నారు. ప్రస్తుతం ప్రజలంతా టిడిపి పాలన కోసం ఎదురు చూస్తున్నారని మరీ ముఖ్యంగా లోకేష్ నాయకత్వంపై ఎంతో నమ్మకంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ఓటమి భయంతో ఉన్న వైసీపీ నేతలకు ఇప్పుడు శంఖారావం యాత్ర ప్రకటించినప్పటి నుంచి నిద్ర పట్టడం లేదని పరిటాల సునీత విమర్శించారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు రంగయ్య, చెన్నేకొత్తపల్లి తేదేపా మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, కిష్టప్ప, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణమున్నంత వరకు జగనన్నతోనే ఉంటా

**- రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారాలు - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
నా ఒంట్లో ప్రాణం ఉన్నంత వరకు వైసిపిని వీడేది లేదని, జగనన్నతోనే ఉంటానని ఈ బంధంఈ నాటిది కాదనిగత మూడు తరాలుగా కొనసాగుతోందని, రాజకీయంగాతనను ఎదుర్కోలేకే కొందరు దుష్ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం తన క్యాంపు కార్యాలయం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తాను లోకేస్ బాబును కలిశానని,టిడిపిలోకి చేరుతున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని, తన ప్రాణం ఉన్నంత వరకు వైసిపిలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో తమ కుటుంబానికి అనుబంధం ఉందన్నారు. లోకేష్‌ను తాను రాజకీయ నాయకుడిగానే గుర్తించలేదన్నారు. మాజీ మావోయిస్టు లోచర్ల పెద్దారెడ్డి విగ్రహం మాయం కావడానికి తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. లోచర్ల విజయభాస్కర్ రెడ్డికి ఎలాంటి నామినేటెడ్ పోస్టు ఇవ్వలేదన్న అక్కస్సు తోనే తనపై నిందలు వేస్తున్నారన్నారు. అసలు మాజీ మావోయిస్టుల కాలనీ ఏర్పాటు చేసింది తానేనని, పెద్దారెడ్డి విగ్రహం నెలకొల్పడంలో తాను ఉన్నానన్నారు. విజయభాస్కర్ రెడ్డికి, మాజీ మావోయిస్టులకు మధ్య విభేదాలు ఉన్నాయని, అయినా విగ్రహాలు ఎత్తుకెళ్ళే సంస్కృతి తనది కాదన్నారు. నాపై అసమ్మతి కొందరికి ఉండవచ్చని, ఎవరైనా టికెట్ ఆశించడంలో తప్పులేదన్నారు. ఎవరేమిచేసినా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనేనని, ఇక్కడ ఎమ్మెల్యేగా తానే ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 14 నుండి నల్లమాడ మండలం చారుపల్లి నుండి ఎన్నికల ప్రచారం చేపడతామని, ఆరు మండలాల్లో ఆరు టీములు ప్రచారం చేస్తామన్నారు. ఈ నెల 18న ఉమ్మడి జిల్లాలో సిద్ధం మహాసభలను రాప్తాడులో నిర్వహిస్తున్నామన్నారు. ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# లేపాక్షి శిల్ప కళ మహాద్భుతం

**- సుప్రీం కోర్టు న్యాయమూర్తులు**



**లేపాక్షి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు వెంకటనారాయణభట్టి, అసనుద్దీన్ అమానుల్లా పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశశ్వర ఆలయాన్ని వారు సందర్శించారు. లేపాక్షికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు పర్యాటక గెస్ట్ హౌస్‌లో ఎస్‌పి మాధవరెడ్డితోపాటు పోలీసులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయానికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్, రఘులు వారికి పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవిత వినాయకుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు చరిత్ర వేలాడే స్తంభం గర్భగుడిలోని ఉత్తమ జాతి పురుషుడు, స్త్రీ చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహామూర్తి, సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు మెమెంటోలను అందజేసి సత్కరించారు. వీరితోపాటు హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్‌రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎస్పీ మాధవరెడ్డి, అదనపు జిల్లా జడ్జి శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి, అడ్వకేట్లు రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, సదాశివరెడ్డి, పనిభూషణ్, డిఎస్‌పి కన్జక్షన్, తహాశీల్దారు బాల నరసింహులు, సిఐ ఈరన్న, ఎస్సై గోపి తదితరులు ఉన్నారు.

లేపాక్షి ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న దృశ్యాలు


# తమ హయాంలోనే ప్రారంభించి పూర్తి కూడా చేశాం

**- సూర్యనగర్ రోడ్డుప్రారంభ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
గత ఎన్నికల సమయంలో ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని చెప్పిన హామీలను 56నెలల వైసీపీ పాలనలో చేసి చూపించామని, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని సూర్యనగర్‌లో నూతనంగా 1.98 కోట్లతో ఏర్పాటు చేసిన ప్రధాన రోడ్డును శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని పంగల్‌రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు 4 లైన్ రోడ్డు నిర్మాణం, సోమలదొడ్డి నుంచి నగరంలోని పాతూరు వరకు గుత్తి రోడ్డు నాలుగు వరుసల నిర్మాణం పనులను వైసీపీ పాలనలోనే ప్రారంభించి పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నగరంలోని ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చామని ప్రజా సమస్యల పరిష్కారం పట్ల తమకున్న నిబద్ధతకు తాను చేసిన పనులే నిదర్శనమన్నారు. గతంలో టిడిపి పాలనలో మేయర్, ఎంపి, ఎమ్మెల్యే వర్గాలుగా నాటి పాలకులు విడిపోయి నగరాభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో వైసీపీ ప్రజాప్రతినిధులంతా కలిసిక ట్టుకుగా గతంలో ఎన్నడూ లేని రీతాఇలో నగరాభివృద్ధిని చేపట్టామన్నారు. ప్రజల సహకారంతో కరానున్న రోజుల్లో మరింత అభివృద్ధి నగరంఒల చేపడుతామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, నగర కమిషనర్ మేఘస్వరూప్, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, కార్పోరేటర్లు అబుసాలెహా, సైఫుల్లా బేగ్, బాబాఫక్రుద్దీన్, బాలాంజినేయులు, సాకే చంద్రలేఖ, రాజేశ్వరితోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ హరి మున్సిపల్ కమిషనర్గా పదోన్నతి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



వీడ్కోలు సభలో కమిషనర్ను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ హరి మున్సిపల్ కమిషనర్గా పదోన్నతి పొందడంతో ఈ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, సీనియర్ జర్నలిస్టు లింగప్రసాద్ స్థానిక చల్లా కాంప్లెక్స్లో ఏర్పాటు చేసిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ వీడ్కోలు సమావేశానికి జిల్లా వినియోగదారుల సంఘ గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్చౌదరి, జర్నలిస్టుల సంఘ జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ పెట్రోల్ బ్యాంక్ప్రదీప్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రోజ్లీ రాజేష్, బిఎస్ఎన్ఎల్, ఎస్డిఇ, హిందీ నరసప్ప అల్లుడు నారాయణ, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి, మానవ హక్కుల సంఘం కార్యదర్శి మారుతి ప్రసాద్, శుభ్రత పరిశుభ్రత పాటించడంలో, క్వారెంటైన్లో ఉన్న వారికి సేవలో ప్రజల మన్ననలు పొందిన హరి మున్సిపల్ కమిషనర్గా నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు వెళ్లడం పట్ల అభినందన, వీడ్కోలు, సన్మానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## 288 కర్నాటక టెట్రా ప్యాకెట్లు స్వాధీనం ఇద్దరు అరెస్ట్

బ్రహ్మసముద్రం పిబ్రవరి 10 ప్రభాతవార్త,



అరెస్ట్ చూపుతున్న లింగమయ్య,గంగాధర,వీరేష్

జిల్లా యస్పి కేకేఎన్ అన్బురాజన్ అదేశాలమేరకు కర్నాటకా మద్యంపై పోలీసుల మెరుపుదాడులు నిర్వహించారు. మండలంలోని ఎరడికెర చెక్పోస్టువద్ద బ్రహ్మసముద్రం పోలీసుల సోదాల్లో ఎరడికెరకు చెందిన వీరాదాసు,మల్లేసు కర్నాటకా రాష్ట్రం శిరివాళం గ్రామంలోని సూపర్ బార్ రెస్టారెంట్నుండి సుమారు 288 కర్నాటకామద్యం టెట్రాప్యాకెట్లను ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న వారిని బ్రహ్మసముద్రం పోలీసులు అరెస్ట్చేసి రిమాండ్కు పంపినట్టు పోలీసులు తెలిపారు.

## పాలవాయిలో నూతన ప్రార్థన మందిరం ప్రారంభోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ప్రార్థనా మందిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రార్థన మందిరాలు సకల జనులకు ప్రయోజనం రెవరెండ్ సత్యశ్రీ సోమ్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి కళ్యాణదుర్గం మండలం పాలవాయి గ్రామంలో పాస్టర్ జాన్ పాల్ నేత్రుత్వంలో పాలేం ప్రార్థన మందిరంను ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. తొలుత సంఘ వ్యవస్థాపకులు దైవజనులు పాల్ రాజుని స్మరించి ప్రార్థనతో నూతన మందిరంను రెవ సత్య శ్రీసోమ్ హైదరాబాద్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, కళ్యాణదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు చల్లా కిషోర్చౌదరి, రాయదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు పాస్టర్, వీరేష్లు ప్రారంభించారు. అనంతరం ముఖ్య ప్రసంగికులు, సత్య, చల్లా కిషోర్లు దైవ వర్తమానం యేసు క్రీస్తు బోధ నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించు అని చెప్పారు. ఆప్రకారం ఇలాంటి ప్రార్థన మందిరాలు మేలు చేకూరుస్తాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచు నాగరత్న, మండల అధ్యక్షురాలు మారుతమ్మ, మదర్థెరిస్సా మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, పాస్టర్ జన్సన్, జోసెఫ్, జైపాల్, డేవిడ్పాల్, స్వరూప్, పెద్దలు చల్లా రాజశేఖర్చౌదరి, రోజ్లీ రాజేష్, రవిరాజ్, మత్తయి, సచివాలయం ఓబిలేసు, వందలాది మంది విశ్వాసులు పాల్గొన్నారు. అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఆరె స్తాతోపాటు అతిథులకి సన్మానం చేశారు.

## పశువుల పాకకు నిప్పు మూగజీవి సజీవ దహనం

కంబదూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఏడి నాగలింగేశ్వర్రెడ్డి



మృతి చెందిన పశువుతో రైతు

మండల కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీ సమీపంలో ఉన్న పశుగ్రాసానికి గత అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టడంతో ఆ మంటల్లో ఒక ఎద్దు సజీవ దహనం అయింది. ఆ మంటల్లో నుంచి మరో ఎద్దు తప్పించుకొని ప్రాణాలతో బయటపడింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీకి చెందిన జయచంద్ర(సవారప్ప)ల అనే రైతు రోజుమాదిరిగా తమ పశువులను పశువుల పాకలో కట్టేశారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పంటించడంతో సవారప్ప అనే రైతుకు చెందిన ఎద్దు పూర్తిగా మంటల్లో కాలిపోయి మృతి చెందింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందుకున్న పశుసంవర్ధక శాఖ ఏడి నాగలింగేశ్వర్రెడ్డి స్థానిక నాయకులు సర్పంచ్ భర్త తిమ్మప్ప, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలి శంకరప్పలతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రైతు మీడియాతో మాట్లాడుతూ పశువుల ద్వారా తమ జీవనోపాధి ఆధారపడి ఉందని కన్నీటి పర్యంతమయ్యారు. వ్యవసాయం చేసుకుంటూ ఉన్న తమకు ఇంతో ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. 10 ట్రాక్టర్ల పశుగ్రాసంతో పాటు కోళ్లఫారమ్ పూర్తిగా కాలి బూడితపాలు కావడంతో తమకు సుమారుగా రూ.10 లక్షలు ఆస్థి నష్టం వాటిల్లిందని రైతు తెలియజేశారు. కావున సంబంధిత అధికారులు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు కోరారు. అంతేకాకుండా ఘటనకు పాల్పడిన దుండగులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని రైతు అన్నారు.

## కణేకల్లు ఇన్చార్జ్ ఎంపిడిఓగా గూడెన్న...

కణేకల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డీగా విధులు నిర్వహిస్తున్న గూడెన్న కణేకల్లు మండల పరిషత్ ఇన్చార్జ్ ఎంపిడిఓగా జెడ్పిసీఈఓ నదియాదేవి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ ఎంపిడిగా బాధ్యతలు చేపట్టినున్నట్లు ఆయన తెలిపారు. కణేకల్లు మండల పరిషత్ నందు ఎంపిడిఓగా పనిచేసిన శ్రీనివాసులు ఎన్నికల నేపథ్యంలో బదిలీ పై వెళ్లారు.

## ఇచ్చిన హామీలను అమలుచేసిన ఘనత సీఎం జగన్ది... మెట్టు విశ్వనాథ్రెడ్డి

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



ఇంటి ఇంటికి మెట్టు కార్యక్రమంలో వైకాపా శ్రేణులతో మెట్టు విశ్వనాథ్రెడ్డి...

రాష్ట్ర సీఎం జగన్మోహన్రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందని మరి అలాంటి నాయకుడికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెట్టు విశ్వనాథ్రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన డి.హీరేహాళ్ మండల పరిధిలోని దొడఘట్ట, కాదలూరు, బాదనహాళ్, కె.హడగిలి, పి.హడగిలి గ్రామాల్లో సర్పంచ్ లీలావతి వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, జిల్లా వైకాపా ఉపాధ్యాయుడు రాళ్ల తిమ్మారెడ్డి, ఆ పంచాయితీ వైకాపా నాయకుడు ఎస్హెచ్ఆర్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి మెట్టు కార్యక్రమంను మెట్టు విశ్వనాథ్రెడ్డి నిర్వహించారు. వైకాపా శ్రేణులతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మన ప్రియతమ నేత అన్ని సామాజిక వర్గాల వారికి అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి జగనన్న ఏ ఇంటికి ఎంత మొత్తంలలో సంక్షేమ పథకాలు ద్వారా ఆర్థిక సహాయం అందించిందో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిసూనత అమలు చేసిన పద్దతులను ఆయన తెలిపారు. మన అధినాయకుడు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఇప్పటికే అధికశాతం నెరవేర్చి అర్హులైన వారి అందరికి మదిలో తన స్థానం పదిలం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి క్షణం ప్రజల గురించే ఆలోచించే మన ముఖ్యమంత్రికి మీరందరూ చేయూతనిస్తూ సహాయ సహకారాలు అందించి మీ ఓటుతో అండగా నిలవాలని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుదర్శన్రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాస్రెడ్డి, పరమేశ్వర్రెడ్డి, రుద్రేష్, ఎంపిటిసి శివలింగప్ప, కోఆప్షన్ సభ్యులు హబీబుల్లా, మార్కెట్యార్డు చైర్మెన్ బోజరాజ్నాయక్, జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యులఉ రవీంద్రనాథ్రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, విద్యా కమిటి చైర్మెన్ తొండే వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్, బిసిసెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, జిల్లా వైకాపా మైనార్టీ కార్యదర్శి ఖాసీంపీర, వైకాపా నాయకులు కల్యం నాగరాజు, శివరామరెడ్డి, పెద్ద ఆంజినేయులు, మురళీ మోహన్రెడ్డి, ఈశ్వర్రెడ్డి, కున్నురు మహేష్, చిత్రయ్య, హెచ్కె హనుమంతరెడ్డి, సింగాడి మంజు, ఖాసీంపీర, ఆంజిరెడ్డి, బీమరెడ్డి, జయరామ్రెడ్డి, రవి, శివరెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేష్రెడ్డి, గోపాల్రెడ్డి, కల్యం లోకేష్, నారప్ప, గంగిరెడినడ, పాలాక్షిరెడ్డి, ఎర్రిస్వామి రెడ్డి, నడపన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులు అర్పించిన వైకాపా శ్రేణులు...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు..

మండల పరిధిలోని నాగలాపురం గ్రామానికి చెందిన బెస్త సురేష్(36) అనే యువకుడు శనివారం తెల్లవారు జామున మూడున్నర గంటలకు స్వర్గస్తులైయారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా శ్రేణులు నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబానికి ప్రగాడ సానుబూతి వ్యక్తం చేశారు. ఆ కుటుంబాన్ని అన్ని విదాల పార్టీ అండదండలు ఉంటాయని, చిన్న వయస్సులోనే ఈ యువకుడు మృతి చెందడం చాలా బాధాకరమని, ఆ కుటుంబానికి భగవంతుడు తీరని అన్యాయం చేవాడని మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. మృతునికి నివాళులు అర్పించిన వారిలో సోమలాపురం సర్పంచ్ సుదర్శన్రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, నాగలాపురం సర్పంచ్ హనుమంతరెడ్డి, ఆంజిరెడ్డి, శివకుమార్, బోయ వన్నూరుస్వామి, బెస్త గోవిందు తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి....

రాయదుర్గం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



పోస్టర్లు విడుదల చేస్తున్న మెట్టు ఏపిఐఐసి చైర్మెన్ గోవిందరెడ్డి

గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఈ నెల 13,14,15వ తేదీల్లో జరుగుతున్నాయని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపిఐఐసి చైర్మెన్, వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మెట్టు నివాసంలో ఆయన చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనులోన్ల చైతన్యం రావాలని ప్రతి ఒక్క గిరిజన విద్యార్థులు యువత ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో స్థిరపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్యార్డు చైర్మెన్ బోజరాజ్నాయక్, జివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్నాయక్, గిరిజన సంఘం రాయదుర్గం డివిజన్ అధ్యక్షులు హరినాయక్, మోహన్నాయక్, వెంకటేష్నాయక్, ప్రసాద్నాయక్, గోపినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇవ్వమంటే ముందస్థు అరెస్టు చేయడం సరికాదు... ఏఐవైఎఫ్

రాయదుర్గం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



విద్యార్థి సంఘం నాయకులు నోటీసులు అందిస్తున్న పోలీసులు

దగాకోర్ డిఎస్సీ కాదు రూ.25 వేలతో మెగా డిఎస్సీ విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 11వ తేదీన ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగిందని, ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా పోలీసులచేత నోటీసుల పేరుతో ఇళ్ల దగ్గరకి వచ్చి ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని సీఎం జగన్ ప్రభుత్వం చూస్తున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొత్రేష్ మండిపడ్డారు. శనివారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేసినోటీసులు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ముఖ్యమంత్రికి రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కుతో నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో శ్రీకాకుళంలో డిఎస్సీ నిరుద్యోగి, దివ్యంగులైన నిరుద్యోగి, రాష్టంలలో అధిక ఉద్యోగాలు విడుదల చేయకపోవడంతో మనస్థాపంతో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు. మినీ డిఎస్సిని ఎన్నికల స్టంట్ని ఎన్నికలకు ఉపయోగిస్తున్నారన్నారు. నిరుద్యోగులకి రాష్ట్రంలో పరిశ్రమల కల్పన లేదని, కనీసం ఉన్నటువంటి ఉద్యోగాలనైనా భర్తీ చేస్తారంటే వాటిని కూడా పెడచెవిన పెట్టి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నారన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఓడించవలిసన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా కార్యవర్గ సభ్యులు యోగేంద్ర, తాలుకా నాయకులు దినకర్, తేజ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మాటలు అర్థరహితం...

### గౌని ఉపేంద్రారెడ్డి

రాయదుర్గం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న గౌని ఉపేంద్రరెడ్డి

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి వైసీపీ టికెట్ రానందుకు పిచ్చి పట్టి అర్థరహితమైన మాటలు మాట్లాడుతున్నాడని వైసీపీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంకాలం ఆర్అండ్బి అతిథిగృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా కాపు రామచంద్రారెడ్డి తాము మెట్టు గోవిందరెడ్డి గెలుపుకు కృషి చేయడం లేదని వచ్చే ఎన్నికల్లో ఓడించి ఇన్చార్జ్ పదవి చేపట్టడానికి తాను, పొరాళ్ల శిల్ప, కేశవరెడ్డి తదితరులు కుట్ర చేస్తున్నామని వాట్సప్లో మెసేజ్లు పెట్టడం అతనికి పిచ్చి పరాఖాస్టకు చేరినట్లు తెలుస్తోందన్నారు. ఇక నుంచైనా ఇలాంటి పిచ్చి పనులు చేయకుండా ఉండటం మంచిదన్నారు. మేము నిస్వార్థంగా వైసీపీ పార్టీ తరుపున మెట్టు గోవిందరెడ్డిని గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్యార్డు చైర్మెన్ ఉషారాణి, వైసీపీ నాయకులు పొరాళ్ల శివ, అరవ శివప్ప, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెడపల్లిలో బహిరంగ సభ

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని పెడపల్లిలో ఆదివారం ఉదయం 11 గంటలకు తన ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ఈ కార్యక్రమానికి జిల్లా ముఖ్యనాయకులంతా హాజరవుతారని, కావున తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పల్లె పిలుపునిచ్చారు.

## వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



టీకాలపై అవగాహనకల్పిస్తున్న దృశ్యం

వ్యాధి నిరోధక టీకాలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రశాంతి గ్రామ్, ఆర్.వి. జానకీ రామయ్య కాలనీ గర్భవతులకు మరియు పిల్లలకు అవగాహన కల్పించారు. వారికి టీకాలు వేసిన అనంతరం సిహెచ్ఓ నగేష్ మాట్లాడుతూ, గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, పౌష్టికాహారం, ప్రయోజనాలు వివరించారు. టీకాలు, ల్యాబ్ పరీక్షలు చేయించుకోవాలని, ప్రమాద గర్భస్థ స్థితి కలిగిన గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు చేయించుకోవడం వల్ల కిలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లిబిడ్డ ఎక్స్ప్రెస్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, కాన్పు తరువాత పిల్లలకు వేసే టీకాలను సమయానికి వేయించుకోవాలన్నారు. డ్రైడే, ఫ్రైడే వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి అపర్ణ, ఆరోగ్య కార్యకర్తలు ప్రమీల, అమృత, ఆశా కార్యకర్త అనిత పాల్గొన్నారు.

## 4వ రోజు కొనసాగిన అన్నక్యాంటీన్

పుట్టపర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



అన్నక్యాంటీన్ ద్వారా భోజనం అందిస్తున్న సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి కేంద్రంలో మూత పడ్డ అన్నా క్యాంటీన్ను అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో 4వ రోజు కొనసాగించినట్లు జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. పేదవాని ఆకలి తీర్చేందుకు ఈ క్యాంటీన్ ఏర్పడిందని, అయితే వైకాపా ప్రభుత్వం ఈ క్యాంటీన్లను రద్దు చేసి పేదల కడుపుకొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫి, మాజీ వైస్ ఎంపిపి చిమిరాల సుధాకర్, బిసి తెదేపా నాయకులు తిరుపాల్, కడ్డీల సత్యం, యువనాయకులు లెక్కల బాబునాయుడు, పుట్టపర్తి దెపెపా అర్బన్ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు పి.చిన్నకుళ్ళాయప్ప, యాసిన్, గోపాల్నాయుడు, చెన్నప్ప, మహేష్, బాలాజీ, నాగరాజు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## మంగళకరలో జిల్లా విద్యావైజ్ఞానిక ప్రదర్శన

కొత్తచెరువు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త





విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

జగనరాజుపల్లిలోని మంగళకర ఎడ్యుకేషనల్ సొసైటీ నందు 2022-23 ఇన్స్పైర్డ్ విద్యావైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో 87 ప్రాజెక్టులకు గాను 84 ప్రాజెక్టులు ప్రదర్శించగా, అందులో 8 చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ప్రదర్శనకు ఎంపిక కాబడ్డాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర స్థాయి పరిశీలకుడు శుభ్రత్ పాల్గొన్నారు. డిఇఓ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో కూడా విజేతలుగా నిలిచి దేశ భవిష్యత్తులో మంచి శాస్త్ర వేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ఎడి రామకృష్ణ, డిఎస్ఓ వెంకటరమణ, సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సెంతిల్కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ వెంకటస్వామి, అకాడమీ కో ఆర్డినేటర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 14న ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం

### -పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం ఈనెల 14వ తేదీన బుధవారం మేజర్ గ్రామ పంచాయతీలోని సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశానికి వార్డు సభ్యులందరూ హాజరుకావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఫెక్సీలు చించడం సిగ్గు సిగ్గు....

### " మేము సిద్ధం "తో మా అడుగులు వెనక్కి పడవు...

### - జనసేన పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త వి.మణికంఠ

గుంతకల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రహదారిలో జనసేన పార్టీ ప్రచార సాధన ఫెక్సీ చించిన వైనంగా దర్శనమిస్తున్న దృశ్యం.

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు, భూ ఆక్రమణలతో అభివృద్ధి కుంటు పడిన తీరుండటంను ప్రజలు గుర్తించారన్న నగ్నసత్యాన్ని విస్మరిస్తూ కేవలం పాలన పట్ల ప్రశ్నించిన ఆయా పార్టీల ఫెక్సీల ఏర్పాటులో కూడా ద్వేషంను పూరిసూ తమ పార్టీ ప్రచార ఫెక్సీని చించడం సిగ్గుచేటని గుర్తించాలని గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ హితవు చెప్పారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని కసాపురం రోడ్డులో తమ పార్టీ చేపట్టిన " మేము సిద్ధం" అన్న నినాదంతో ప్రచారం గల ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ద్వేషంతో సదరు ఫెక్సీని చించి తమ దురాగత ఆగడాల దుశ్చర్యలను బహిర్గతం చేశారు. తమ ప్రచారంలో భాగంగా ప్రజలను జాగృతం చేస్తూ ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలకుల పిలుపుకు తమ పార్టీ అధినేత జనసేనాని పవన్కళ్యాణ్ ఇచ్చిన సందేశంగా " మేము సిద్ధం " అంటూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అడుగులు వేశామన్నారు. తమ అడుగులను జీర్ణించుకోలేని పలువురు ఇలా ఫెక్సీలను చించే చర్యలకు పాల్పడుతున్న తీరు హేయంగా ఉందని, వారి ఇలాంటి హేయమైన చర్యలకు తమ అడుగులు వెనక్కి వేయడం జరుగదన్న సత్యాన్ని గుర్తించాలన్నారు. ఏదిఏమైనా ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి జగన్రెడ్డి పాలన పట్ల నమ్మకం సన్నగిల్లడమే కాకుండా ఈసడించుకుంటున్నారు. తమ అధినేత పిలుపుతో తమ ప్రచారాల ఫెక్సీల ఏర్పాటుకు ప్యాంట్లు తడుపుకుంటున్నారనడానికి ఇదే తార్కాణమని ఎద్దేవా చేశారు. ఇలాంటి దుశ్చర్యలను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని, రాబోవు ఎన్నికల సమరంలో జనసేన, తెలుగుదేశం పార్టీలను సంయుక్తంగా ప్రజలు స్వాగతించి వైకాపా నాయకులను రాజకీయ సన్యాసం చేయించడం తథ్యమని జోస్యం చెప్పారు. పట్టణంలో ఇలాంటి ప్రచారాల సాధనాలైన ఫెక్సీలను చించే దుశ్చర్యలపై పోలీసులు స్పందనగా ప్రశాంతతకు భంగకరం కాకుండా దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ జనసేన పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

## రోడ్డు ప్రయాణాలలో భద్రతా నిభంధనలు తప్పనిసరి

గుంతకల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ ర్యాలీ నిర్వహణ దృశ్యం.

వివిధ వాహనాల ప్రయాణాలలో ప్రాణ రక్షణగా నిభంధనలు తప్పక పాటిస్తూ గమ్యస్థానాలకు చేరుకోవాలని గుంతకల్లు ఆర్టిసి డిపో మేనేజర్ బి.నారాయణ స్వామి పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఆయన పర్యవేక్షణలో పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ నుండి ప్రధాన రహదారి మీదుగా ఎన్టిఆర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వాహనాలలో రోడ్డుపై ప్రయాణాలు సాగించే సమయంలో అప్రమత్తతతో నిభంధనల ఆచరణగా గమ్యస్థానాలకు చేరుకోవడం కుటుంబం భాధ్యతల పట్ల మీ ప్రాధాన్యత ఏమేరకు అవశ్యమో మొదటగా గుర్తించాలన్నారు. ప్రయాణీకులుగా ఇతర ప్రాంతాల సుఖవంతమైన ప్రయాణాలకు ఆర్టిసి బస్సుల ప్రాధాన్యత శ్రేయస్కరమన్నారు. తనతో పాటు సిబ్బంది సంయుక్తంగా రహదారిలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ రోడ్డు భద్రతల నియమాల పాటింపుగా నినాదాలతో ర్యాలీ సాగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిపోకు చెందిన డ్రైవర్లు, కండెక్టర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లుతో పాటు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

### - లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు



శ్రీవారి పల్లకీ మోస్తున్న ఆలయ ఈఓ కె.విజయ్కుమార్, భక్తులు

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిళంలో వెల సిన లక్ష్మినరసింహ స్వామి ఆలయం లో స్వస్తిశ్రీ శోభకృత్నామ సంవత్సరం మాఘమాస పాడ్యమి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి నీటి ప్రవాహంలో గల్లంతైన సినీ సైడ్ డాన్సర్

### -కొనసాగుతున్న గాలింపు, లభించని ఆచూకీ

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంవద్ద కళ్యాణదుర్గం రోడ్డులోని హంద్రీనీవా ప్రధాన కాలువలో సరదాగా ఈతకు వెళ్లిన హైదరాబాద్కు చెందిన సినీ సైడ్ డాన్సర్ మస్తాన్వలి (18) నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. శనివారం ఉదయం సన్నిహితులతో కలిసి ఈతకు వెళ్లిన మస్తాన్వలి ప్రమాదాన్ని గ్రహించకుండా కాలువ మధ్యలో ఈత కొడుతూ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. దీంతో అక్కడున్నవారు గమనించి అతని కోసం కాలువలో ముమ్మరంగా గాలించినా అతని ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. హైదరాబాద్కు చెందిన మస్తాన్వలి శనివారం ఉదయమే పెద్ద కౌకుంట్ల గ్రామంలోగల తన అమ్మమ్మ ఇంటికి వచ్చినట్లు తెలియవచ్చింది. అతనికి తండ్రి రజాక్, తల్లి బానుబేగం ఉన్నారు. ఇతను హైదరాబాద్లో ఉంటూ సినీ సైడ్ డాన్సర్గా పనిచేస్తున్నాడని సమాచారం. మస్తాన్వలి గల్లంతు కావడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. అతను సురక్షితంగా బయట పడాలని ప్రార్థిస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కేంద్రం మద్దతు పట్ల ఎంఈఎఫ్ హర్షం



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మ ఆదిగ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌కు సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలపడం పట్ల ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన ఎంఈఎఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 11న హైదరాబాద్‌లో మందకృష్ణ మ ఆదిగ నాయకత్వంలో జరిగిన మాదిగల విశ్వరూప మహా సభకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాదిగలకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్పగారి గంగాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి హనమంతరావు, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు సాకే నరసింహులు, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ రాయుడు, నగర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాసులు, ప్రసాద్, హరికృష్ణ, అనిల్‌కుమార్, పి.గంగాధర్, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞ వికాస పరీక్ష విజయవంతం



మోడల్ పేపర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యా వేత్త ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తయారు చేయబడిన ప్రశ్న పత్రం ఈ రోజు అనంతపురం నగరంలో ఎ స్వి జూనియర్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ తూరు పరమేష్, ఎస్వి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఖాజావలి మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ పి.దస్తగిరి, కె.మల్లికార్జునరావు, ఎం.వలీబాషా, ఎం.మౌనయ్య, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి శివ, ఉపాధ్యక్షులు సోము, నాయకులు బీమా, మాదేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు మెచ్చిన ఉత్తమ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ఆర్జెడిని సన్మానిస్తున్న వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఏపి మోడల్ స్కూల్, సిబిఎస్ఈ జాయింట్ డైరెక్టర్‌గా వెళ్తున్న మార్తాల వెంకటకృష్ణారెడ్డిని వివిధ సంఘాల ఉపాధ్యాయ బృందంతోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ శనివారం కడపలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. దాదాపు ఐదు సంవత్సరాలపాటు ఆర్జెడిగా విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మార్దాల వెంకట కృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు ముడితాటి నరసింహారెడ్డి, వేణుగోపాలరావు, అనంతపురం జిల్లా వైఎష ఆర్‌సిపి నాయకులు ఓబుళపతి, కడప వైఎస్ఆర్టిఎఫ్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ, స్కౌట్ అధికారులు వెంకట సుబ్బయ్య, శంకర్‌రెడ్డి, బాలసుందరం, లక్ష్మికర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిరియర్ రిలీఫ్ వెంటనే ప్రకటించాలి

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఐఆర్ వెంటనే ప్రకటించాలని పిఆర్‌టియు ఏపి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మిట్టా కృష్ణయ్య, ఎఎం గిరి ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. శనివారం జరిగినటు వంటి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశంలో మిట్టా కృష్ణయ్య మాట్లాడుతూ.. ఐఆర్‌ను ప్రకటించాలని, డిఎస్సీ-2024 నోటిఫికేషన్‌లో ఇచ్చినట్లు అప్రెంటీస్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్దయర్శిలు బి.రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, సి.రామకృష్ణారెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, సుగుణమ్మ, వి.దామోదర రెడ్డి, ఉమామహేష్, ఎస్.రామకృష్ణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలువురు సర్పంచులు,మాజీ ఎంపీపీలకు పార్టీలోకి ఆహ్వానం పలికిన కందికుంట



మాజీ ఎంపీపి మనోహర్‌రెడ్డి ఇంట్లో చర్చలు జరుపుతున్న కందికుంట

**తలుపుల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

మండలపరిదిలోని వేపమానిపేట గ్రామంలో కందికుంట పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు,ఇద్దరు మాజీ ఎంపీపీలకు పార్టీలోకి ఆహ్వా నం పలికారు. వైసీపీకి చెందిన లక్కసముద్రం,పెన్నబడివాండ్లపల్లి, వేపమాని పేటకు చెందిన సర్పంచులు,కాంగ్రెస్ చెందిన మాజీ ఎంపీపీలకు మనోహర్‌రెడ్డి, విజయారెడ్డి తెలుగుదేశం పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు.ఈ సంద ర్భంగా వారు,ఇంకా కొంతమంది మా సహచర నాయకులతో చర్చించి తొందర్లోనే పార్టీలోకి చేరుతామని తెలిపారు.కందికుంట మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంక్షేమం తప్ప అభివృద్ధి చేయలేదని తెలిపారు.చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ ముబారక్, వాల్మీకిస్కూల్, అధినేతపవన్‌కుమార్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, శ్యాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి,బాబురెడ్డి,బార్గవరెడ్డి,జయచంద్ర,శంకర నాయకులు పాల్గొన్నారు.

## కళాకారుడిగా దేవరాజ్ సేవలు మరువలేనివి

**- స్వరరాగ నాటక కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు దేవరాజ్‌కు సన్మానం**

**పామిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



స్వరరాగ నాటక కళాసమితి వ్యవస్థాపకులు దేవరాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

స్వరరాగ నాటక కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు దేవరాజ్ ఔత్సాహిక కళాకారులకు అంది స్తున్న సేవలు మరువలేనివని కళాకారులు పుంజా కృష్ణారావు, పరదేశి రత్నరాజు కొనియా డారు. పట్టణంలోని స్వరరాగ నాటక కళాసమితి కార్యాలయం నందు శనివారం ఆసంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు దేవరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామిడి పరిసర ప్రాంతాల ఔత్సాహిక కళాకారులకు తన స్వరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయం నందు ఉచితంగా తర్ఫీదునిస్తూ అనేకమందిని కళాకారులుగా తీర్చిదిద్దుతున్న ఘనత దేవరాజ్‌కే దక్కుతుం దన్నారు. పద్మశ్రీ బుర్రకథ పితామహులు నాజర్ 104వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన జన్మస్థలమైన గుంటూరు జిల్లా పొన్నేకల్లులోని తన శిష్యుడు సినిమా సంగీత దర్శకులు చక్రవర్తి కళావేదిక నందు ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్, మ్యాట్రోల సలీంబాషా చేతుల మీదుగా స్వరరాగ నాటక కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు దేవరాజ్ ప్రశంశా పత్రాన్ని అందుకుని ఘనసత్కారాన్ని పొందటం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని తెలియజేస్తూ కళాకారుడిగా దేవరాజ్ తన వద్ద ఉన్నటువంటి కళను ఇరతరులకు పంచుతూ అనేకమందిని కళాకారులుగా తీర్చిదిద్దుతూ వారందరికీ ఆరాధ్యదైవంగా మారుతున్నారని ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కళాకారులు, దేవరాజ్ శిష్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల డబుల్ ఎంట్రీల గురించి ఏఓకి ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న టిడిపి నేతలు

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రాప్తాడు నియోజకవర్గంలో దాదాపు 1500 ఓటర్లు డబుల్ ఎంట్రీలు ఉండడం వాటిని గుర్తించి బూత్ నెంబర్, సీరియల్ నెంబర్, పేరు ఓటర్ఐడి, ఒకే పేరుతో ఉన్న వ్యక్తులను గుర్తించి ఏఓ పద్మావతికి అందజేశారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ గోపాల్‌గౌడ్, యూనిట్ ఇన్‌చార్జ్ బోయపాటి బాలప్పనాయుడు, వడ్డే మురళీకృష్ణ, బిఎల్ఎలు జూటూరు వెంకటేషులు, అఖిల్, ఉప్పర శ్రీనివాసులు, రామాంజి, హరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన సిఆర్‌పిలు

**కూడేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



జిల్లా విద్యాశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలుపుతున్న సిఆర్‌పిలు

అనంతపురం జిల్లా నూతన విద్యా శాఖ అధికారిగా నియమించబడిన వరలక్ష్మికి మర్యాద పూర్వకంగా కలిసి సిఆర్‌పిల సంక్షేమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఆర్‌పిల సమస్యలు, సమ్మె కాలపు జీతాలు చెల్లించేలా రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని కోరారు. దీనికి డిఈఓ సానుకూలంగా స్పందించి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర అధికారులు దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి నరసింహామూర్తి, రాష్ట్ర నాయకులు వెంకటరమణ, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి టికెట్ కోసం రామ్‌చరణ్ యాదవ్ దరఖాస్తు



దరఖాస్తులను సమర్పిస్తున్న రామ్‌చరణ్ యాదవ్

**శింగనమల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విజయవాడలో శనివారం శింగనమలకు చెందిన రామ్‌చరణ్ యాదవ్ అనంతపురం పార్లమెంట్ స్థానానికి పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 13 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశానని, అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని తనకు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట బుక్కరాయ సముద్రం మండల కన్వీనర్ మాడిశెట్టి సురేష్, ఇమామ్, హరిరాయల్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ విజయవంతం



నమూనాలను పరిశీలిస్తున్న పరిశీలకులు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

నగర శివారులోని ఏపి మోడల్ స్కూల్‌లో 11వ ఇన్స్‌స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను గుత్తి ఉప విద్యాశాఖాధికారి శ్రీదేవి ప్రారంభించారు. మొత్తం 106 ప్రాజెక్టులకుగాను 91 ప్రాజెక్టులు హాజరయ్యాయి. వాటిలో అత్యుత్తమమైన 7 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్‌కు చెందిన స్వరాజ్య రాష్ట్ర పరిశీలకులుగా హాజరైనారు. న్యాయ నిర్ణేతలుగా స్థానిక ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు జివిఎల్ ప్రసాద్, రఘుర్ములు, శ్రీదేవి, రామకృష్ణ పాల్గొని అన్ని ప్రాజెక్టులను నిశితంగా పరిశృలించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను, వారి గైడ్ టీచర్లను, ప్రధానోపాధ్యాయులను నూతన డిఇఓ బి.వరలక్ష్మి అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ, పలువురు హెచ్ఎంలు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు మృతి



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, హుస్సేన్ పీరా ఫైల్‌ఫోటో

**కదిరి టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకులు కెఎస్ హుస్సేన్ పీరా (89) అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. హుస్సేన్‌పీరా కెవి.వేమారెడ్డి తరం నుంచి రాజకీయాల్లో ఉంటూ పూర్వం రాష్ట్ర నాయకులు జలగం వెంకగళరావు శిష్యునిగా ఉంటూ అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులుగా, కదిరి ఈద్గా కమిటీ అధ్యక్షునిగా విధులు నిర్వర్తించారు. కాంగ్రెస్ పార్టీలో దివంగత నేతలు పివి.నరసింహారావు, దామోదరం సంజీవయ్య, గుడిసెల వెంకటస్వామి, మునిస్వామిలతో సన్నిహితంగా ఉంటూ సుదీర్ఘంగా రాజకీయాల్లో వివిధ పదవులు అదిరోహించి ప్రజలకు సేవలు అందించారన్నారు. ప్రస్తుతం ఈయన కుమారుడు కెఎస్ బావుద్దీన్, వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షునిగా, కోడలు దిల్షాద్ ఉన్నీసా కదిరి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు.

**ఎమ్మెల్యే సంతాపం :** అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కెఎస్.హుస్సేన్‌పీరా మృతిపై కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చే శారు. శనివారం హుస్సేన్‌పీరా మృతదేహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వెంకటనారాయణరెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న ఈయూ నాయకులు

**కదిరి టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక ఆర్టిసి డిపో ఎంప్లాయిస్ నాయకులు ఎన్‌జిఓ హోంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి సత్యసాయిజిల్లా రీజనల్ సిపిపి ఆర్ఎస్.రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, నబీరసూల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 70/71 సర్క్యూలర్‌ను రద్దు చేసి 1/2019 సర్క్యూలర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవి.నాగార్జునరెడ్డి, జివైపి.రావు, నాయుడు, పిఇ.ఖాన్, టిజెడ్.ఖాన్, రవికుమార్, హరికుమార్‌లు యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 21న అయోధ్య శ్రీరాముల కళ్యాణోత్సవం



రథయాత్రకు స్వాగతం పలుకుతున్న భక్తులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

ఈ నెల 21న కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శ్రీ అయోధ్య రాముల కళ్యాణోత్సవం శుభకార్యక్రమానికి తరలిరావాలని కదిరి సేవా భారతి ఆధ్వర్యంలో ఓడీచెరువు మండలంలోని రథయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని ఎంబీక్రాస్, వేమారెడ్డిపల్లి, ఆకుతోటపల్లి నుండి ఓడీచెరువు మీదుగా మామిళ్లకుంట్లపల్లి, డబురువారిపల్లి, కొండకమర్ల, బత్తినిపల్లిలో అయోధ్య సీతారాములు కళ్యాణోత్సవ ప్రచార రథయాత్ర నిర్వహించి రాత్రి కుసుమవారిపల్లిఈశ్వరీమాత ఆలయం వద్ద భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో భక్తులు, ప్రజలు శ్రీసీతారాములు కొలువై ఉన్న ప్రచార రథోత్సవానికి భజనలు చేస్తూ, పూలు చల్లుతూ అపూర్వస్వాగతం పలకారు. కాయ కర్పూరం, పూలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రథయాత్ర ప్రముఖ్ హర్షవర్ధన్, కదిరి సేవా భారతి సభ్యులు శ్రీనివాసులు, దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన కదిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అయోధ్య సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కళ్యాణోత్సవం పాల్గొనే దంపతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కళ్యాణమహోత్సవం సందర్భంగా ప్రవచనకర్త శ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు బోధిస్తారన్నారు. కావున భక్తులు స్వామి వారి కళ్యాణోత్సవంకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ, సేవా భారతి సభ్యులు చంద్రశేఖర్, పిట్టా ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరయ్య, పుల్లప్ప, సాదీ నాగరాజు, నాగప్ప, నరేష్, కుళ్లాయమ్మ, పూజారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతికి తరలిరండి

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

గుత్తి సేవాగడ్‌లో నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం సత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గిరిజనలు, బంజారాలు తరలిరావాలని గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 13, 14, 15 వ తేదీలలో గుత్తి సేవాగడ్‌లో సత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నా రన్నారు. ఈ వేడుకలకు ఏపితో పాటు కర్నాటక, తెలంగాణా, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల నుండి బంజారులు వస్తున్నారన్నారు. ఈ జయంతి వేడుకలను మరింత జయప్రదం చేసేందుకు గిరిజన తండాల నుంచి గిరిజనలు అధిక సంఖ్యలో తరలిరావాలి వారు కోరారు. ఈ సమావేశంలో ఏబిఎస్ఎస్ మండల అధ్యక్షులు రమణానాయక్, జిల్లా కమిటీ సభ్యులు మోహన్‌నాయక్, సహాయ ఉపాధ్యక్షులు లాల్కా రమేష్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు రత్నాబాయ్, టీచర్‌లు బాబునాయక్, సుధాకర్‌నాయక్ సిఈసీ సభ్యులు అంబులెన్స్ భాస్కర్‌నాయక్, వేణునాయక్ పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీలో గల వందల సంవత్సరాల పురాతన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో 41వ శనివారంను పురస్కరించుకుని భక్తులు స్వామివారికి అభిషేక, అలంకరణ ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ప్రజలు స్వామివారికి పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని స్వామి ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఇంటింటికీ వైసీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- ఎంపిపి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, తోపుదుర్తి రామాంజినేయులు**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**కూడేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండలంలోని ఇప్పేరు గ్రామ పంచాయితీలోని పి.నాగిరెడ్డిపల్లి గ్రామం లో ఇంటింటికీ వైసీపీ అనే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభిస్తున్నట్లు మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ జల్లిపల్లి దేవేంద్ర, మండల జనరల్ సెక్రెటరీ రామాంజినేయులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉరవకొండ నియోజక వర్గంలో అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి పనులకు సంబం ధించి కరపత్రాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా సర్పంచులు, ఎంపిటి సిలు, పార్టీ అనుబంధ సంఘాలు, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సోమవారం ఉదయం 9 గంటలకు నాగిరెడ్డిపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, మండల ఎంపిపి నారాయణరెడ్డి ,డ జడ్పిటిసి అశ్విని,హరీష్, వైస్ఎంపిపిలు, దేవా,సుబ్బమ్మ,జిల్లానాయకులు పాల్గొంటున్నారన్నారు.

## ఘనంగా బోనగిరి మౌనేష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- బోనగిరి మౌనేష్‌రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలి కుటుంబ సభ్యులు,నాయకులు**



పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేస్తున్న బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి10ప్రభాతవార్త:**



కుటుంబ సభ్యులతో కలసి కేక్ కట్ చేస్తున్న దృశ్యం

రాప్తాడు నియోజకవర్గ వైకాపా మాజీ యూత్ కన్వీనర్, కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వర ప్రసాద్‌రెడ్డిల ముద్దుల కుమారుడు బోనగిరి మౌనేష్‌రెడ్డి పుట్టినరోజు వేడు కలు కుటుంబ సభ్యులు, నాయ కులు సమక్షంలో ఘనంగా నిర్వ హించి ఆయురారోగ్యాలతో నూరేళ్ళు జీవించాలని తల్లి దండ్రులు,బోనగిరి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు తెలిపారు. రాప్తాడు నియోజక వర్గ వైకాపా మాజీ యూత్ కన్వీనర్,కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ శోభ వరప్రసాద్ రెడ్డి కుమారుడు బోనగిరి మౌనేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు వారి నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బోనగిరి మౌనేష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు,బోనగిరి కుటుంబ సభ్యులు మౌనేష్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌనేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను రూరల్ మండలంలోనివైకాపా నాయకులు,బోనగిరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. మౌనేష్‌రెడ్డి నూరేళ్ల ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగాను జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. బోనగిరి మౌనేష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి 500 మంది రోగులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో బోనగిరి కుటుంబ సభ్యులు, రూరల్ మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలు ఎవరు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడాకుండ తాగునీరు అందిస్తాం

**-రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్,కార్యదర్శి రామకృష్ణ**

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి10ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలోని ప్రజలు ఎవరు వేసవి కాలంలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా తాగునీటి అందిస్తామని గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్,పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామాల్లోని ప్రజలు ఎవరు వేసవి కాలంలో తాగునీటీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కోనకుడదని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు శనివారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలోని ధోబి కాలనీ సమీపంలో తాగునీటి సమస్య పరిష్కరం కోసం రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ నూతన బోరును వేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కుడా తాగునీటీ సమస్యరాకుండ చూడడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామంలోని బిఎన్ఆర్ కాలనీ సమీపంలో నాయకులతో కలిసి నూతనంగా బోరును వేయడంతో రెండు ఇన్‌చులు నీరు పడడంతో గ్రామంలోని ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ బోరు నుంచి పంచాయితీలోని ప్రతి ఇంటికి తాగునీరును అందించి ప్రజలు ఎవరు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**
I, MATAM RAVINDRANATH TAGURE (OLD NAME) S/O MATAM SIVAIAH H.NO: 36-186-1, INDUSTRIAL ESTATE, BELLARY ROAD, ANANTHAPURAMU. PIN 515004, A.P, CHANGING MY NAME FROM MATAM RAVINDRANATH TAGURE(OLD NAME) TO **MATAM RAVINDRANATH TAGORE** (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED AS **MATAM RAVINDRANATH TAGORE** FOR ALL PURPOSE.

**CHANGE OF NAME**
I, THOLLAGADUGU ZAREENA (OLD NAME) W/O CHUKKALURU CHAND BASHA H.NO.: 16/645-1-2, NANDALAPADU, TADIPATRI, ANANTHAPURAMU-DT PIN-515411, A.P, CHANGING MY NAME FROM THOLLAGADUGU ZAREENA (OLD NAME) TO **CHUKKALURU JAREENA** (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED AS **CHUKKALURU JAREENA** FOR ALL PURPOSE



ధోబి కాలనీ సమీపంలో నూతన బోరు వేయిస్తున్న సర్పంచ్ అంజినేయులు యాదవ్

04ATP13_04ATP13.qxd 10-02-2024 PM 10:55 Page 1



# వైసీపీని మరోమారు గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

**- అభివృద్ధి సంక్షేమమే మా నినాదం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**


మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా మరోమారు వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 48వ డివిజన్ పరిధిలో శనివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి వైసీపీ 56 నెలల పాలనలో అందించిన సంక్షేమం చేసిన అభివృద్ధిని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అందించారన్నారు. ప్రజలు కూడా వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పట్ల సంతోషంగా ఉన్నారని, ఇంటింటికి వైసీపీ కార్యక్రమంలో ప్రజా స్పందన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలంతా రానున్న ఎన్నికల్లో అర్బన్ నియోజకవర్గంతోపాటు రాష్ట్రమంతా వైసీపీని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి వైనాట్ 175 నినాదానికి ప్రజలంతా మద్దతిస్తున్నారని, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల తోపాటు 25 పార్లమెంట్ స్థానాల్లో వైసీపీ గెలుపొందుతుందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరించడంతో పాటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి ఈ నెల 18న రాప్తాడు వద్ద నిర్వహించనున్న సిద్ధం సభకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతిసాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, రాష్ట్ర కార్పొరేషన్‌డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, భూమిరెడ్డి జాహ్నవి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, కార్పొరేటర్లు శ్రీనివాసులు, శేఖర్‌బాబు, దుర్గాదేవి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైపుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలయ్యను విమర్శించడం విడ్డూరంగాఉంది

- వైకాపా పాలనలో చేసిన అభివృద్ధిని చపించండి
- పంచాయితీలను నిర్వీర్యంచేసింది వైకాపానే
- విలేకరుల సమావేశంలో టిడిపినేతలు

**లేపాక్షి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను వైకాపా నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందని మండల టిడిపి కీన్వనర్ జయప్ప నాయకులు విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షి లోని ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలోవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ.. నిరంతరం హిందూపురం నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా పాలనలో కూడా అభివృద్ధి చేయలేని వైకాపా నాయకులు బాలకృష్ణను విమర్శిస్తే సహించేది లేదన్నారు. నందమూరి బాలకృష్ణ ఎక్కడ ఉన్నా హిందూపురం అభివృద్ధి తప్ప వేరే ఆలోచన చేయలేదన్నారు. హిందూపురంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు నెలకు 7 లక్షల రూపాయలను వెచ్చించి అన్నా క్యాంటీన్‌నిర్వహించడం జరుగుతోందన్నారు. రాజ్యసభ సభ్యుడు క నకమేడల రవీంద్ర నిధులు 60 లక్షల రూపాయలతో పలు రహదారుల ఏర్పాటుకు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సిరివరం కిష్టప్ప, మారుతి ప్రసాద్, రమాంజినమ్మ, నాగలింగారెడ్డి, సర ్పంచు సిద్దు, ఆవుల రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అభి, ఈడిగ, రమేష్, అంగడి అంజి, బుల్లెట్ రవి, చంద్రశేఖర్ గౌడ్, డిష్ మంజు, ఎన్‌బికె మూర్తి, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ..

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరం పట్టణంలోని పలువురకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టణానికి చెందిన కాకి శ్రీనివాసులుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల రూపాయలు, ముదిగుబ్బ మండలం ఎం.కొట్టాల గ్రామానికి చెందిన బి.సుజాతకు ఒక లక్ష రూపాయలు, పట్టణంలోని ఎర్రగుంటలో మిలటరీ కమ్యునిటీ హాల్ నిర్మాణం కొరకు 50 వేల రూపాయలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేస్తూ, నియోజకవర్గ ప్రజలకు అండదండలుగా ఎల్లప్పుడూ ఉంటానని తెలిపారు.

# ప్రజాసంక్షేమం అభివృద్దే ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి లక్ష్యం

**- దేవరపల్లిలో 30 ఏళ్ళ సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే వైవీఆర్‌కు ఘనసన్మానం**


గుంతకల్లు ఎమ్మెల్యే వైవీఆర్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

**పామిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ప్రజాసంక్షేమం అభివృద్దే గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి లక్ష్యం అని వైసీపీ బిసిసెల్ నాయకులు వైస్‌ఎంపీపీ భర్త నక్కా ఓబుళేసు కొనియాడారు. మండల పరిదిలోని దేవరపల్లి గ్రామంలో స్మశాన వాటికకు సరైన రహదారి లేకపోవటంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మండల పరిషత్ నిధులను వెచ్చించి రహదారిని ఏర్పాటు చేయించటంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు శనివారం ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వైసీపీ బిసిసెల్ నాయకులు వైస్‌ఎంపీపీ భర్త నక్కా ఓబుళేసు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ది ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. దేవరపల్లి గ్రామంలో స్మశాన వాటికకు సరైన రహదారి లేకపోవటం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే రహదారిని ఏర్పాటు చేయించాలని మేమే కోరిన వెంటనే స్పందించి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మండల అభివృద్ధి నిధులను కేటాయించి రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పామిడి ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డికి సూచించటం అందుకు అయన రూ.2 లక్షల నిధులను వెచ్చించి స్మశాన వాటిక రహదారికి గుండా ఏపుగా పెరిగిన ముళ్ళకంపలను తొలగించి గ్రావెల్ వేయించి రహదారిని ఏర్పాటు చేసి గ్రామస్థుల 30 ఏళ్ళ కళను సాకారం చేయటం సంతోషించదగ్గ విషయం అని అందుకు మేమంతా వారికి రుణపడి ఉంటామన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.వెంకట్రామిరెడ్డి మరోసారి గుంతకల్లు ఎమ్మెల్యేగా పదవీ బాద్యతలు చేపట్టడం తధ్యం అని ఆదిశగా సైనికుల్లా కృషి చేస్తామని నక్కా ఓబుళేసు వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి నక్కా నారప్ప, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, రాము, శంకర్, ఓబుళేసు, రాజ్‌గోపాల్, పుల్లయ్య, నరశింహులు, పరమేష్, మల్లిఖార్జున, రమణయ్య, శంకరయ్య, నారాయణ, అమర్నాథ్, నల్లప్ప, నాగేషు, గణపతి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణస్వామి ఆలయంలో హుండీల సొమ్ము విలీనం

**- సీఐ సమక్షంలో రెండు హుండీల సొమ్మును కలిపిన దేవాదాయశాఖ అధికారులు**


ఆలయ కమిటీ హుండీలోని సొమ్మును దేవాదాయశాఖ హుండీలోకి వేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చోళరాజుల కాలంనాటి ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయంలోని రెండు హుండీల్లోని సొమ్మును దేవాదాయశాఖ అధికారులు విలీనం చేశారు. ఈనెల 16న జరిగే రథసప్తమి వేడుకల నిర్వహణపై వివాదం నడుస్తుండగా ఇటీవల హైకోర్టు వేడుకలు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ, గ్రామస్థులు సమీష్టిగా నిర్వహించాలని తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే శనివారం సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగడాల క్రిష్ణయ్య, స్థానిక ఎంపీపీ యం.నరసింహులు, యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య యాదవ్, గ్రామస్థుల సమక్షంలో ప్రధానాలయంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన హుండీను తెరిచి అందులోని భక్తులు సమర్పించిన నగదు కానుకలను దేవాదాయశాఖ హుండీలో కలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ధనుంజయ, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ పంట రైతును పరామర్శించిన పరిటాల సునీత


రైతును పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండలంలోని కెజి కుంట గ్రామాని కి చెందిన రైతు నడిమింటి శివ తన పొలంలో నాలుగు కి ్వంటాళ్ల వేరుశనగ విత్తనం వేసి పంట ను సాగు చేయగా, పంట దిగుబడిలేక కనీసం పశువుల మేతకైనా ఉపయోగపడుతుందని పంటను తొలగిస్తున్న విషయం తెలిసి మాజీ మంత్రి పరిటాల సునీత వెళ్లి పరిశీలించి, రైతును పరామర్శించారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త మృతికి నివాళులు అర్పించిన పరిటాల సునీత


నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మండలంలోని పిఆర్ కొట్టాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్య కర్త వడ్డే వెంకటరా ముడు అనారోగ్యంతో మరణించగా, మండ ల తెదేపా నాయ కులతోపాటు మాజీ మంత్రి పరిటాలసునీత గ్రామానికివెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# యాత్ర-2 మూవి ఒక అద్భుతం

**- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి**


యాత్ర-2 మూవిని తిలకిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

**శింగనమల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

యాత్ర-2 సినిమాను అద్భుతంగా తీశారని, దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేసిన మంచిని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ ప్రయాణాన్ని దర్శకుడు మహివిరాఘవ కళ్లకు కట్టినట్లు తెరకెక్కించారని, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ప్రశంసించారు. శనివారం జిల్లాకేంద్రంలోని త్రివేణి థియేటర్‌లో నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ఎమ్మెల్యే దంపతులు, నియోజకవర్గ సమన్వయ కర్త ఎ o.వీరాంజినేయులు యాత్ర-2 సినిమాను తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ రాజకీయ జీవితం తెలుగు ప్రజలందరికీ సుపరిచితం అన్నారు. తండ్రి దివంగత నేత వైఎస్ఆర్ మరణాంతరం ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో ఎదుర్కొన్న సంఘర్షణ, రాజకీయాల పరంగా ఎదుర్కొన్న అడ్డంకులను జగన్‌మోహన్‌రెడ్డి అధిగమించిన తీరును అభిమానులు మెచ్చేలా సినిమాలో చూపించడం హర్షించ దగ్గ విషయమన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాత్రను హీరో జీవా ఒదిగిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాఘవరెడ్డి, రఘునాథరెడ్డి, నరసింహారెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఆసరాతో అక్కా చెల్లెమ్మలకు కొండత అండ...


ఆసరా మెగా చెక్కును విడుదల చేస్తున్న ఏపిఐఐసి చైర్మెన్, ఎమ్మెల్యే

**బొమ్మనహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆసరా పథకం ద్వారా ప్రతిఅక్కాచెల్లెమ్మలకు కొండతఅండగా నిలిచారని ఏపిఐఐసి చైర్మెన్ మెట్టుగోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివా రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో నాలుగో విడత వైయస్ఆర్ ఆసరా మెగా చెక్కును ఏపిఐఐసి చైర్మెన్, నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహా న్‌రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నన్నాడని, పథకాలను అందిచ దంలో ఆయనకి ఆయనేసాటి అని ఆయన పేర్కొన్నారు. మండలంలో మొత్తం 776మహిళలకు పొదుపు సంఘాలకు రూ.5.32కోట్లు మంజూరైందన్నారు. ముందుగా ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, పామిడి వీరాంజినేయులు, డిఆర్‌డిఏ వెలుగు ఏసీ గంగాధర్, ఏపీఎం సురేఖ, జడ్పిటిసి నీలవేణి, ఎంపిపి పద్మాచంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు రమేష్, నాగరత్నమ్మ, వైసీపీ మండల కన్వీనర్ రామాంజినేయులు, వైసీపీ నాయకులు చంద్రశేకర్‌రెడ్డి, లోకేష్, సత్తన్న, రామకృష్ణ, ఆనంద్‌రెడినడ, జయరాంరెడ్డి, కేశవరెడ్డి, పరమేశ్వర, లాలుసాబ్, వెంకటాచలపతి రెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం డీఈవోగా వరలక్ష్మి బాధ్యతలు స్వీకరణ



కలెక్టర్,జెసిలకు పుష్పగుచ్ఛంలు అందజేస్తున్న డీఈవో బి.వరలక్ష్మి


డీఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఈవోలు, హెచ్‌ఎంలు



డీఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యాశాఖ, సమగ్రశిక్ష సిబ్బంది

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లావిద్యాశాఖ అధికారిగా బి.వరలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీఈవోగా పనిచేస్తున్న కె.శామ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి బదిలీ చేశారు. అప్పుడు డీఈవో (ఎఫ్ఏసీ)గా ఆర్జేడీ క్రిష్టారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత రాష్ట్ర బాలభవన్ డైరెక్టర్ యం.సాయిరామ్‌కు డీఈవో (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు అప్పగించారు. ఆయనకు ఆగస్టు ఆఖర్‌లో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో దీర్ఘ కాలిక సెలవుపై వెళ్ళారు. అప్పడు డీఈవో ఆఫీసులో ఏడిగా పనిచేస్తున్న వి.నాగరాజుకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఆ స్థానంలోకి అన్నమయ్య జిల్లా రాయచోటి డీవైఈవోగా పనిచేస్తున్న బి.వరలక్ష్మి డీఈవోగా పదోన్నతి పొంది అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన డీఈవో శనివారం మధ్యాహ్నం 12:35 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీఈవో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన డీఈవోకు ఏసి గోవిందనాయక్, ఏడిలు క్రిష్ణయ్య, నాగరాజు, సూపరింటెండెంట్లు శ్రీనాథ్, ఆదినారాయణ, సరళ కుమారి, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, డీఈవో ఆఫీస ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఏపివో నాగరాజు, సిబ్బంది, సమగ్రశిక్ష సూపరింటెండెట్ ప్రదీప్ కుమార్, జిసిడివో మహేశ్వరి, ఏఎంవో చంద్రశేఖర్‌రెడ్డి, ఏఏఎంవో మాధవరెడ్డి, అసిస్టెంట్ అలెస్కో ,గోవిందురెడ్డి, ఏఎస్‌వో రాం ప్రసాద్‌రెడ్డి, నాడు-నేడు మానిటర్ ఓబిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన డీఈవో మాట్లాడుతూ...తాను 20-9-1984లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో జాయిన్ అయ్యానన్నారు. ఆ తర్వాత కడప డీఈవో ఆఫీసులో పనిచేశానని, 1991లో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందానని, 2008లో సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొంది చిత్తూరు డీఈవో ఆఫీసుకు బదిలీ అయ్యానని, 2016లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది కడప డీఈవో ఆఫీసుకు బదిలీ అయ్యానని, ఆ తర్వాత అనంతపురం జిల్లా డీఈవో ఆఫీసుకు బదిలీ అయ్యానని, ఆ తర్వాత రాయచోటి డీవైఈవోగా పనిచేశానని, ప్రస్తుతం డీఈవోగా పదోన్నతి పొంది అనంతపురం జిల్లా డీఈవోగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకువద్దామని నూతన డీఈవో పేర్కొన్నారు.

## నూతన డీఈవోకు శుభాకాంక్షలు వెల్లువ

నూతన డీఈవోగా బి.వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ హెచ్‌ఎం, ఎంఈవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు తారా చంద్రనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, ఎంఈవో-1లు వెంకటస్వామి, మల్లికార్జున, ఎంఈవోలు-2లు రామచంద్ర, లింగా నాయక్, హరికృష్ణ, మల్లికార్జున, హెచ్‌ఎంలు సాయి ప్రసాద్, శ్రీనివాస ప్రసాద్, మహేశ్వర్, వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవిందారెడ్డి, రవీంద్రారెడ్డి,వెంకటరమణప్ప, కృష్ణా నాయక్, రోగప్ప, వెంకటరెడ్డి, విశ్వనాథరెడ్డి, రామకృష్ణ, గోపాల్, ఓబిరెడ్డి, శివ ప్రసాద్, ఎస్టీయూ, యుటిఎఫ్ నాయకులు, ఏపి హెచ్‌ఎం సంఘం జిల్లా అధ్యక్షులు జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల మురళీకృష్ణ, అజ్మతుల్లా, భాస్కర్ నారాయణలతో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు నూతన డీఈవోను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనంతపురంలోని జెఎన్‌టియు ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన యువ న్యాయవాదుల సదస్సు దృశ్యాలు







